Regd. No. B/NL 18

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 16-5-75

See Hundreds of
Fantastic
Designs and Shades
in
TERENE
SUITINGS and SHIRTINGS

MODERN
STORES

Phone : 421
Trunk Road - Nellore

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 20

17-5-75 నేటి శనివారం నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
మ్యాట్నీలతో ప్రారంభం

SABATA
సబట
(స్కోప్ అండ్ కలర్)

లీన్ వాన్ క్లీఫ్ నటించిన
కాంగా సంచలన చిత్రం.

# గుజరాత్ ఎన్నికలనంతరం పి.వి.కి కాంగ్రెస్ అధ్యక్షత?

( మా హైదరాబాదు విలేఖరి )

ప్రవాహంలో సుడిగుండాలవలెనే రాజకీయాల్లో సుళ్ళు వలయాలుగా ఏర్పడడం, మళ్ళీ ఆ ప్రవాహంలో కలిసిపోవడం జరుగుతుంది. కాని ప్రతిసారీ ఒడ్డున ఉన్న వారికి ప్రతి సుడిగుండమూ భయంకరంగానూ, వినాశకరంగానూ కనబడుతుంటుంది. దక్షిణాదికి దాడిచేసిన జయప్రకాశ్ ఉద్యమ కూడా అట్లాగే కనుమరుగు అయింది; సద్దుమణిగింది. ఏదైనా మరొక కారణంతో ఉద్యమం వస్తే జయప్రకాశ్ కు అంకితం కావచ్చు.

ముఖ్యమంత్రి మర్తసరిగా మూడుమాటలలో జె. పి., సంజీవరెడ్డి లకు విజ్ఞప్తి చేశారు – తెలుగువారు రెండు వుద్యమాలలో నష్టపడి వున్నారు; మళ్ళీ మరో ఉద్యమానికి ప్రజలను గురిచేయవద్దని. సమంజసంగానూ, సమయోచితంగానూ ఉంది అది. తర్వాత తెలిసింది–సంఘటిత సమితి సభ్యులెవరెవరో. అంతా పూర్వానుస్వారాలే! ముందు ఏదైనా అంతే నిలబడితేనే వాటికి విలువ వచ్చేది.

దక్షిణాది రాష్ట్రాలలో పాతకాంగ్రెసు మద్దత్తు జె. పి. ఉద్యమానికి ఉండదు; జనతా ఫ్రంటు స్థాపనకు ఉండదు. అది కామరాజ్, సంజీవరెడ్డి వైషమ్యాలవల్ల తేలిపోయింది. జె. పి. సూటిగా ప్రశ్నించి సంజీవరెడ్డి చేత పాతకాంగ్రెసుకు నమస్కారం పెట్టించాడు. గుజరాత్ ఎన్నికల్లో జనతాఫ్రంటు పొట్లు చూసుకొని, సంజీవరెడ్డి పార్లమెంటు ఎన్నికల వ్యూహం రచిస్తాడేమో చూడాలి. జనతాఫ్రంటుకు అభ్యర్థుల కొదవ వుండదు. ఎందుకంటే కండూతి ఉన్న వ్యక్తులు ఎవరో ఒకరు దూకుతూనే వుంటారు. ఇదివరకు పోటీ పడ్డ వాళ్ళంతా గెలిచారా? కాని నాకూ కావాలి అని ఉబలాటపడే జనం ఎప్పుడూ ఉంటారు కదా!

అందుకని యీసారి పార్లమెంటు ఎన్నికలకు సారథ్యం వహించే భారం ముఖ్యమంత్రి వెంగళరావుపైనే ఆధారపడి వుంటుంది. ఒంగోలు జిల్లాపరిషత్తు అధ్యక్షుని ఎన్నికతతంగం ఆయనకు మంచి అవకాశం కలిపించింది – అసమ్మతీయుల నాటకం ఆటకట్టు చేసుకు. మరి బ్రహ్మానందరెడ్డిగారి ఆత్మీయుడయిన నాగిరెడ్డి ఎందుకు ఇట్లాంటి తప్పటడుగువేశాడో తెలియదు. అధికార కాంగ్రెసు అభ్యర్థిపైన బహిరంగంగా తిరుగుబాటు చేయడంలో వివేకం ఏమిటి అని రాజధాని రాజకీయ వర్గాలను విస్మయపరిచింది.

గ్రూపు రాజకీయాలు తిరుగుబాటుకు దారితీయడం కొత్తకాదు. అసమ్మతీయులు



ముఖ్యమంత్రిత్వంమీద మోజుపోలేదు!

పార్టీలో పోట్లాటకు మాత్రమే సిద్ధపడాలి కాని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నిర్ణయించిన పార్టీ అభ్యర్థిని ఓడిస్తే పార్టీ ఎక్కడకు పోతుంది అని వారు ఆలోచించినట్లు

— కొరవ 7వ పేజీలో

చక్కని భోజనం, సౌకర్యమైన వసతి

విచ్చేయండి!

మీ అభిరుచులకు అనుగుణమైన
కొత్త కొత్త మార్పులు ప్రవేశపెట్టాం.

అందుకే మిమ్ములను విచ్చేయమంటున్నాం!

చేయితిరిగిన వంటవాళ్ళు, మర్యాదెరిగిన
వడ్డెనదార్లు, శుచి రుచికరమైన భోజ్యములు
ఇంటి వాతావరణాన్ని మరపించు వసతులు

అజంత అప్సర

బోర్డింగ్ అండ్ లాడ్జింగ్
ట్రంకురోడ్డు – నెల్లూరు
ఫోన్: 100

అర్ధభోజన వసతికూడా వుంది.

TOPSELL PRESENTS
A TOP DRINK

టాప్సెల్ సమర్పించు
టాప్ డ్రింక్

SUN-SIP

MANGO JUICE మ్యాంగో జూస్

IN NELLORE AVAILABLE AT:
నెల్లూరులో లభించుచోట్లు: —

PINAKINI SUPER MARKET — పినాకిని సూపర్ మార్కెట్
POORNA BISCUIT FACTORY — పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ
NIRMALA RESTAURANT — నిర్మల రెస్టారెంట్
SIMLA & SEEMA — సిమ్లా అండ్ సీమా
CHANDRA BHAVAN DELUXE — చంద్రభవన్ డీలక్సు
HOTEL POORNA — హోటల్ పూర్ణా

Distributors for NELLORE & CHITTOOR Districts:

TOPSELL

R. R. STREET, NELLORE.

# శిస్తులు: కనుపర్తిపాడు రైతులు హైకోర్టు స్టే తెచ్చుకున్నారు!

## కోట కార్యక్రమాల 'రద్దు'-వెంకటగిరి కాలేజిలెక్చరర్ల దీక్ష విరమణ - ఆర్. డి. ఆర్., ఆనం సభలు-రాపూరు జూనియర్‌కాలేజి ఈసంవత్సరమే!

ప్రభుత్వంతో ఢీకొనాలంటే, ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేయాలంటే అందరికీ సాధ్యంకాదు. పట్టుదలకావాలి, అంతకంటే మించి డబ్బుకావాలి. నెల్లూరు తాలూకా కనుపర్తిపాడు సర్పంచ్ శ్రీ వల్లూరెడ్డి హరిశ్చంద్రారెడ్డి అసాధ్యుడుగానే వున్నాడు. రివిన్యూ అధికార్లు శిస్తు వసూలుకుపోతే, రెట్టింపు శిస్తును ఆయన ఆక్షేపించాడు. పెన్నడెల్టాలో ఎనిమిది మాసాల పాటుదల వసతిలేదు కాబట్టి, శిస్తు రెట్టింపు తమకు వర్తించకూడదని ఆయన మొదటి వాదం. రెట్టింపు శిస్తుకు తాము ఆక్షేపణ తెలుపుకోవచ్చు కాబట్టి, తన ఆక్షేపణకు అధికారులు వ్రాతపూర్వకంగా జవాబివ్వాలని ఆయన రెండవ కోర్కె. అధికార్లు రెండూ నిరాకరించారు; తమకు తెలిసిందల్లా, శిస్తు కట్టకుంటే జప్తు చేయడమేనని చెప్పారు. తాను జప్తుకైనా సిద్ధమే కాని, శిస్తు కట్టబోనని ఆయన ఎదురు తిరిగాడు. అధికార్లు జప్తుకు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితుల్లో హరిశ్చంద్రారెడ్డి, పొన్నపోలు ప్రభాకరరెడ్డిగారలు కలసి హైకోర్టులో రిట్ దాఖల్ చేశారు.

16-1-75, 1-2-75 తేదీలలో అదనపు శిస్తువిధింపుకు పెన్నకాల్వలు, నెల్లూరు చెరువునుకూడా చేర్చుతూ రివిన్యూబోర్డు చేసిన ప్రకటన ఆధారంగా ప్రతివాదులు (నెల్లూరు తాసిల్దారు, స్పెషల్ తాసిల్దారు ముఖలింగేశ్వరరావు) అదనపుశిస్తు వసూలుకు పూనుకోవడం, జప్తుగావించడం చట్టవిరుద్ధమని, వారు అట్టి చర్య తీసుకోకుండా ఉత్తర్వివ్వవలసిందిగా వాదులు హరిశ్చంద్రారెడ్డి, ప్రభాకరరెడ్డి కోరారు.

### జిల్లావార్తలు

దానిపై హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రామచంద్రరావు, వాదుల దరఖాస్తును ఎందుకు ఆమోదించకూడదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా ప్రతివాదులకు నోటీసివ్వాలని ఆదేశిస్తూ; అదనపు శిస్తులు సగం, ఈ ఉత్తరువు చేసిన రెండు వారాలలోగా ప్రతివాదులు చెల్లించే షరతుతో, జప్తు చేసిన వారి వస్తువులు 25-4-75 తేది వేలం, జరగకుండా స్టే ఇస్తూ, 24-4-75 తేది తీర్పు చెప్పారు. పిటిషన్‌మీద విచారణ జరుగుతుంది.

ఈ దావాలో వాదుల పక్షంగా న్యాయవాది శ్రీ పి. కృష్ణారెడ్డి హాజరయ్యారు. హైకోర్టు స్టే ఆర్డరుననుసరించి, జప్తు అస్తుల వేలాన్ని ఆపుతూ తాసిల్దారు ఉత్తరువు చేశారు.

పిటిషన్‌మీద కోర్టు తుది తీర్పు ఏ విధంగా వుండబోతుందో ఏమో కాని, ప్రస్తుతానికి హరిశ్చంద్రారెడ్డి, ప్రభాకరరెడ్డిగారలు విజయం సాధించారనే చెప్పాలి. ఈ విధంగా ఎంతమంది రైతులు కోర్టులను ఆశ్రయించగలరో చెప్పండి!

### కోట రద్దులు

కాలం ఎప్పుడూ ఒక్కరీతిగా వుండదంటారు. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రతిపక్షీయుడైనా, ముఖ్యమంత్రుల పరువు కడిగినా, మంత్రులు తక్కుంగల ప్రభుత్వాధిపతులను తన ప్రాంతానికి రప్పించుకొని, కార్యక్రమాలు ఏర్పాటుచేసి, అధికార వర్గాల్లో పరపతి ఏర్పాటు చేసుకొనేవారు. దాదాపు అందరుమంత్రులూ కోటను సందర్శించినవారే. అటువంటి పరిస్థితి ఇప్పుడు అడ్డం తిరిగినట్టుంది.

—కొరవ 12వ పేజీలో



తుమ్మెలవద్ద పైడేరు ఛానల్‌పై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన. ఎడమవైపు: మేగోరె, ఎస్.ఇ.-బి. వి. రెడ్డి, గునుపాటి, చీఫ్‌ఇంజనీరు ముర్రే. కుడివైపు: ఆర్.డి.ఆర్, బుచ్చి సమితిరాజా మేజారె, కలెక్టరు యు.కె.రే, ఇ.ఇ.-వెంకట్రామరెడ్డి



అన్నదాత ప్రాథమిక పాఠశాల భవనానికి కలెక్టరు రే సతీమణి పమేలా 2 తేది ప్రవేశోత్సవం జరిపింది. ఎడమవైపు భవనదాత కీ. శే. బుచ్చి పుల్లయ్యశెట్టి భార్య అనంతలక్ష్మమ్మ, పమేలా రే, కలెక్టరు యు కె రే; కుడివైపు: మేనకూరు బాలకృష్ణారెడ్డి

# మాటకచేరి

## ★ ఆంధ్ర హిస్టరీ కాంగ్రెస్ ఆవిర్భావం
## ★★ జవహర్‌భారతి రీసర్చ్ పథకం

"History and journalism are never far apart" అంటారొక పాశ్చాత్యుడు. చరిత్రకు పత్రికా రచనకు అంతటి అవినాభావ సంబంధం ఉంది గనుకనే, నిజమైన జర్నలిస్టయిన వారెవ్వరూ చారిత్రక పరిశోధనా వ్యాసంగం పట్ల నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా, నిరాసక్తంగా వుండిపోలేరు; ఉండిపోకూడదుకూడాను!

ఆ దృష్టితో చూస్తే, పైన్నా తక్కువ ఐదునెలల క్రితం తిరుపతిలో జరిగిన ఒకానొక చిన్న సమావేశం, ఇటీవల కావలి 'జవహర్ భారతి'లో జరిగిన మరీ చిన్న సభ—సంఖ్యాత్మకంగా కాకున్నా, గుణాత్మకంగా—'మహాసభ'లనదగినంతటి స్థాయి గల్గినవే! ఈ రెండుమహాసభలకూ సూత్రధారుడు, శీ న నా తి - 'జవహర్ భారతి' ప్రిన్సిపాల్ పరిరెడ్డి పట్టాభి రామరెడ్డి

మొదటి మహాసభ పొందిన డిసెంబర్లో తిరుపతిలో జరిగింది- ముప్ఫయిమందితో! ప్లాటినమ్‌జూబిలీ ఉత్సవానికి తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ చరిత్రాధ్యాపక బృందం ఆ ముచ్చట తీర్చింది. వాళ్లనందర్నీ పట్టాభి రామరెడ్డి ఒక చోట సమావేశపరచి, ఆంధ్రదేశ చరిత్ర రచనకు సంబంధించిన మౌలిక సమస్యలను

### గోపి

గురించి, సుదీర్ఘంగా చర్చలు జరిపారు. రెండురోజులపాటు చర్చలు సాగినతర్వాత, 'ఆంధ్ర హిస్టరీ కాంగ్రెసు'కు పునాదులు పడ్డాయి. ఆంధ్రదేశ చరిత్రాధ్యయన సాధ్యాయంలో నిజంగా ఇదొక నూతన పరిణామం, నవ ప్రారంభం అనాలి.

ఆంధ్రదేశ చరిత్ర అవగాహన, రచన, బోధన, పరిశోధనలకు ఈ సంస్థ ఒక


— కొరవ 7వ పేజీలో


ప్రపంచబ్యాంకు పథకంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఈ ట్రాక్టర్లు లభ్యమవుతున్నాయి!

**IMT 533**

ఈ ట్రాక్టరు భారతరైతాంగం అభిమానించే ఎం.ఎఫ్. 1035 వంటిదే!

తొలుత యుగోస్లేవియాలో మేసి ఫెర్గుసన్ లైసెన్సుతో తయారుచేయబడిన ఐ. యం. టి. 533 ట్రాక్టరు ప్రపంచ బ్యాంకు పథకంక్రింద మీరు పొందవచ్చును. ఇది ఇండియాలో తయారగుచున్న మేసి ఫెర్గుసన్ 1035 వంటిదే. దీనినే భారతి కృషీవలులు తొలిమెన్నిక చేస్తున్నారని ఖ్యాతివచ్చింది. ఐ. యం. టి. 533 ట్రాక్టరు మనదేశపు పరిస్థితులకు తగివున్నది. దానికి పెర్కిన్సు నమూనా మూడు సిలిండర్ల డీసలు ఇంజను వుండి 35 హార్సు పవరు (2000 ఆర్. పి. యం.) కలిగియున్నది. అద్వితీయమైన హైడ్రాలిక్ సిస్టం యీ ట్రాక్టరును సమర్థవంతముచేయుచు పటిష్టమైన వ్యావసాయిక యంత్రముగా రూపొందించబడింది. ఐ. యం. టి. 533 కు ఎం. ఎఫ్. 1035 కు వున్న అన్ని హంగులూవున్నాయి. ఈ రెండు ట్రాక్టర్ల భాగాలు ఒకదానివి ఇంకొకదానికి సరిపడతాయి.




TAFE

ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్
పోస్టు బాక్సు నెం. 3302, మద్రాసు

ఇతర వివరములకు
ఎం. జి. బ్రదర్స్ ఫోను: 366
పొగతోట - నెల్లూరు.
బ్రాంచి: నాయుడుబిల్డింగ్స్,
చిత్తూరు (ఫోను: 688)

